కథ

# ★ చలిమంట ★

రచన: డి. వి. సీతారామమూర్తి

ఆకాశంలో కారు మబ్బులు దట్టంగా కమ్ముకొన్నాయి. ఈదురుగాలి.... అప్పు డప్పుడు మెరుపులు.... వర్షం వచ్చే సూచనలున్నవి.

మోహన్‌బాబు చేలగట్లమీద త్వర త్వరగా నడుస్తున్నాడు. చీకటి పడింది....

ఊళ్ళో దీపాలు మినుకు మినుకు మంటున్నాయి. ఫెళ ఫెళ ఉరిమింది. పెద్దధారలతో వర్షం ప్రారంభమైంది. మోహన్‌బాబు త్వరత్వరగ నడిచిపోతున్నాడు. అతనికి కొద్దిదూరంలో ఒక పూరి గుడిసె కన్పించింది.... దాని వైపు వెళ్ళాడు.

తలుపు తట్టాడు.

"ఎవరు బాబు ?...." లోపల్నుంచి మొగగొంతు వినిపించింది. తలుపు తెరుచుకుంది.

అతను చేతిలో దీపంతో పరికించి చూచాడు.

"అపరిచితుణ్ణి.... వర్షంగా ఉంటే వచ్చాను"

మోహన్‌బాబు చుట్టూ చూస్తూ అన్నాడు.

"కూర్చోండి బాబూ" అతను మంచాన్ని చూపిస్తూ అన్నాడు.

మోహన్‌బాబు మంచంమీద కూర్చున్నాడు.

అన్ని వైపులా చూశాడు. ఆ గుడిసెలో ఉన్న 'పరికరాల్నిబట్టి అతను కమ్మరి అయి ఉండొచ్చు' అనుకొన్నాడు మోహన్‌బాబు.

....అతనికి ఏభై ఏళ్ళుండొచ్చు. వార్ధక్యం తొంగి చూస్తున్నది. జీవితపు లోతుపాతుల్ని అవగాహన చేసుకున్నాడు అతని కంఠంలో మార్దవం, ఆత్మీయత మోహన్‌బాబుని చకితుణ్ణి చేశాయి. అతను తప్ప ఆ ఇంట్లో ఎవ్వరూ లేరు.

"అరె ! తడిసిపోయారే.... ఇదిగో తుడుచుకోండంటూ గుడ్డను అందించాడు.

మోహన్‌బాబు తుడుచుకున్నాడు.

వర్షం తగ్గలేదు....

"నీపేరేమిటి ?" మోహన్‌బాబు ప్రశ్నించాడు.

"వీరయ్య, బాబూ !" ... "కాని అందరూ 'తాత' అంటారు" అతను సమాధాన మిచ్చాడు.

తాత చిన్న చిన్న చితుకుల్ని అన్నిటినీ చేర్చి మంట చేశాడు

చలి ఎముకల్ని కొరికేస్తున్నది. వర్షం కొండలమీద, కోనలమీద తన ప్రతాపాన్ని చూపిస్తున్నది.... ఈదురుగాలి తగ్గలేదు....

"చలికాచుకోండి, బాబూ !" తాత మోహన్ బాబుతో అన్నాడు.

మోహన్‌బాబు మంటదగ్గర కూచున్నాడు. తాతను స్పష్టంగా చూశాడు మోహన్ బాబు....

జీర్ణించి పోయిన విషాద రేఖలు తాత ముఖంలో స్పష్టంగా కన్పిస్తున్నాయి.... స్వేదంచేత కరుడు గట్టిన రేఖలు తాత కష్టించి పని చేస్తాడని తెలుపుతున్నాయి.... అతుకుల బొంతయైన లాల్చీవేసుకున్నాడు. చేతుల నిండా బొబ్బలు.... కొలిమి ఊది జీరపోయిన కంఠం మోహన్‌బాబుకు స్పష్టంగా తెలిసినాయి.

"మీది ఏదేశం తాతా ?" మోహన్‌బాబు చిన్నపిల్లాడిలా ప్రశ్నించాడు.

"ఏ దేశమో నాకే తెలీదు బాబూ ...."

"అరె, చాలా వింతగా ఉందే" మోహన్ బాబు అన్నాడు.

"అవునుబాబూ, నా జీవితమే వింత !" మోహన్‌బాబు విచారించాడు.

"తాత !... నీవెవరు ?".... "చెప్పు.... కొంత కాలక్షేపం గూడా జరుగుతుంది" మోహన్‌బాబు అడిగాడు.

తాత ముఖకవళికలు మారిపోయాయి,

"నా చిన్నప్పుడే నా తండ్రి చనిపోయాడు... నా తల్లే నన్ను పెంచింది. నా కోసం, దేశ దేశాలు తిరిగింది. చివరకు ఒక ధనవంతుడి ఇంట్లో వంట మనిషిగా కుదిరింది. నన్ను ఒక బళ్ళో వేసింది.

నేను పెరిగి పెద్దవాణ్ణయ్యాను. చదువు అబ్బింది ఈ లోపల మల్లితో పరిచయమైంది.... మల్లి బాగా చదువుతుంది, మల్లి చాలా అందంగా ఉంటుంది. ఒక బళ్ళోనే ఇద్దరం చదువుకొన్నాం...." తాత ఆగాడు.

"తాత ! ఆగావేం ?" మోహన్‌బాబు ఆత్రంగా ప్రశ్నించాడు.

తాత రెండు కళ్లు ఒక్కమారు మూసుకున్నాడు....

రెండు కన్నీటి బిందువులు జారి క్రింద పడ్డాయి.

మళ్ళీ చెప్పటం ప్రారంభించాడు.

"....ఒకసారి మల్లిని వాళ్ళ మేనత్త దగ్గరుంచి మల్లి నాన్న, అమ్మ ఊరి కెళ్ళారు. మల్లి పెళ్ళీడుకు వచ్చింది.... నాకుగూడా వయసొచ్చింది. ఒక రోజు మల్లి ఇంటికి వెళ్ళాను.

"ఏం బాబూ ! రా కూచో !" వాళ్ళ మేనత్త అంది.

"మల్లి ఉందా చిన్నమ్మా?" నేనడిగాను.

"ఉంది బాబూ ! పిలుస్తా కూర్చో" అని మల్లిని పిలిచింది.

మల్లి నేను చేనిగట్టుకు షికారుకెళ్ళాము. ఆ మధుర క్షణాలు మరుపు రానివి.

"మల్లీ! ఆఖరుసారిగా అడుగుతున్నాను. మన పెళ్ళి విషయం .... ?"

మల్లి సిగ్గుపడింది. వయ్యారి నవ్వు వలకబోసింది.

"...నాకు నీవు తప్ప ఎవరున్నారు ?" మల్లి సిగలో మల్లెపూలు సువాసనను వెదజల్లుతున్నాయి.

"..............."

మల్లి చాలా అమాయకంగా ఉంటుంది.

సాయంసంధ్య వ్యాపించింది.... నిశ్చలంగా ఉన్న ఏ నేటిలో మల్లి చిన్నరాళ్లు విసిరింది.

కొన్ని రోజులు గడిచాయి.

ఒకనాడు అమ్మకు జ్వరం పెట్టి పోతున్నది సీసా పట్టుకొని ఆస్పత్రికి పరుగెత్తాను. మందు తెచ్చాను... అమ్మకు అందిస్వబోయాను .

'వీరూ ! మల్లికీ పెళ్ళి నిర్ణయమైంది !'

స్నేహితుడు చెప్పగా విన్నాను.

నెత్తిన పిడుగుపడ్డట్లయింది.

మల్లీవాళ్ల యింటికి వెళ్లాను. గదిలో అడుగుపెటబోయాను. మల్లిని పెళ్ళికూతుర్ని చేస్తున్నారు

నిర్ఘాంతపోయాను....

మేలి ముసుగులోంచి మల్లి అందంగా కన్పించింది. నల్లని కాటుక కండ్ల గుండా రెండు అశ్రుబిందువుల్ని రాల్చింది....

నిర్జీవమై పోయాను. వెనక్కి తిరిగి నడిచాను. గమ్యం నాకే తెలియదు. ప్రపంచమంతా నన్ను వెక్కిరిస్తున్నట్లగుపించింది....

మల్లి నన్ను అన్యాయం చేసింది....

ఎవరో ఎదురుగా వచ్చారు.

"వీరూ ! ఎక్కడికి పోతున్నావు?"

"ఏమో ! నాకే తెలియదు !"

"మీఅమ్మకు ప్రమాదంగా ఉంది...."

"ఆ !...."

నా కళ్ళు చెమ్మగిల్లాయి. తిరిగి ఇంటికి వచ్చాను.

అమ్మకు చాలా ప్రమాదంగా ఉంది. డాక్టరును పిలుచుకు వచ్చేప్పటికే అమ్మ ఈ లోకాన్ని విడచింది" తాత మరొకసారి కళ్ళు తుడుచుకున్నాడు.

"పరిస్థితులు మానవుణ్ణి ఎంత సాహసానికైనా సిద్ధపడేటట్లు చేస్తవి, మోహన్ బాబూ !" తాతకంఠం గద్గదికమైంది.

"మల్లి అన్యాయం చేసిందన్నారు లోకులు.

"కాని ఒక విధంగా నేనే మల్లికి అన్యాయం చేశానేమో ననుకొన్నా. అనవసరంగా మల్లి జీవితంలో తల దూర్చాను.

కాని ప్రేమ సహజం... పిచ్చివాణ్ణిగా ఊరూరు తిరిగాను.

నా జీవితం తుపాను అయింది. తుఫాను తగ్గుముఖం పట్టింది.

నాలో మార్పు వచ్చింది. దైవచింతన, పాపభీతి, ఏర్పడ్డాయి.

నా జీవితం నాశనమయింది. నా సర్వస్వం దోచుకుపోయింది. కాలగమనంలో జీవిత రథ చక్రాల క్రింద నలిగిపోయాను.

నేను ఎందుకు బ్రతుకుతున్నాను ?.... అని ప్రశ్నించుకున్నాను.

భగవంతుడు నన్నెందుకు సృష్టించాడు ? వేదాంతం నాలో అంకురించింది.

జీవితమంతా భగ్నజీవిగా ఉండి ఎవర్ని ఉద్ధరిస్తానని అనుకొన్నాను. నేను ఏకాకిని తల్లి లేదు.... తండ్రి లేడు.... బంధువులు లేరు. నాది కమ్మరి వృత్తి.

"పెళ్ళిచేసుకున్నావా తాతా ?" మోహన్ బాబు ప్రశ్నించాడు

"పెళ్ళి..." తాత అన్న మాటలో నిరాశ గోచరించింది విచారంచేత ముఖం ముడతలు పడింది.

".... ఆపద మొక్కుబడే తెలుగుబాషలో నేను త్యాగంచేసింది మోహన్‌బాబూ !" తాత అన్నాడు

తిరిగి చెప్పటం ప్రారంభించాడు.

"నాలో నేను తర్కించుకున్నాను. ఒంటరిగా జీవించాలని మా వూరు విడిచి దూరంగా పోవాలని. ఈ శరీరాన్ని ఇతరుల మేలుకొరకు ఉపయోంచాలని....

... ఈ వూరు వచ్చాను చెమటోడ్చి పనిచేసి ఈ పాక నిర్మించుకున్నాను. ఊరికి దూరంగా ఉండాలనే ఇక్కడ నిర్మించుకున్నాను. చుట్టూ ఖాళీస్థలంలో పూలమొక్కలు పెంచాను. ఒక్క గులాబి మొక్కను శ్రద్ధతో పెంచుతాను. రోజూ నీళ్ళుపోస్తాను. గులాబీలంటే నాకు యిష్టం మోహన్ బాబూ !"

....మల్లికి గులాబీలు యిచ్చేవాణ్ణి. మల్లి మురిసిపోయేది ఆ మధురస్మృతులు మరుపురానివి మోహన్‌బాబూ !"

తాత ఏదో తెలియని ఆనందం పొందాడు. "....వృత్తి చేస్తేగాని జీవనం గడవదు.... నా స్వార్థం కొరకుగాదు. ఊరిలోవాళ్ళు ఎవరన్నా నన్నడిగితే స్వయంగా తాళిబొట్టు చేసిస్తాను. దానిలోనే ఆనందాన్ని అనుభవిస్తాను. ఇతరులకు ఉపయోగిస్తున్నాననే తృప్తి.

"పరోపకారార్థం ఇదం శరీరం" కాని ఒక్కటే నిరాశ.... నా మల్లికి నేను తాళిగట్టలేదని....

"హుం...." తాత నిట్టూర్చాడు.

"....సాయంత్రమయే సరికి గులాబీ విచ్చుతుంది. మనసారా చూసుకుంటాను. ఆనందిస్తాను. గులాబీలో మల్లి ప్రతిబింబాన్ని చూస్తాను ప్రతిరోజూ మల్లిని గుర్తు దెచ్చుకుంటాను. ఆ పువ్వును పవిత్రంగా చూస్తాను. సాయంత్రం ప్రతి రోజు ఒకమ్మాయి వస్తుంది....

"గులాబీ కోసుకోవద్దా తాతా !" అంటుంది వయ్యారంగా.

"కోసుకోమ్మా !"

ఆ అమ్మాయి గులాబీ కోసుకొని వెళ్ళిపోతుంది. రోజూ ఆ విధంగానే జరుగుతుంది.

వెన్నెల రాత్రిళ్ళు పూరిగుడిసె ముందు గులాబీ మొక్కదగ్గర కూర్చొని మధుర స్మృతులు నెమరవేసు కొంటాను. నా మల్లి వలనే.

బౌనన్నట్లు గులాబీ చాల తలూపుతుంది. తెలియని ఆనందంతో పరవశుణ్ణయి పోతాను. ఇదేబాబూ నా జీవితం...

(తరువాయి 24 వ పేజీలో)

నాటికా కూడా ప్రసారమైనాయి. రెండూ ప్రచార సాధనాలే అయినా రెండవ దానిలోని నాటకీయతకు తోడు నటీనటుల నేర్పువల్ల ఇది బాగా రక్తి కట్టింది.

డిసెంబరు 2 రాత్రి 9—5 కు విజయవాడ కేంద్రం నుంచి శ్రీ బలివాడ కాంతారావు రచన "కోరికల సత్యం" ప్రసారమైంది. నాటికలో గొప్ప వేదాంతం ఉంది; కనకలింగేశ్వరరావుగారు చెప్పినట్లు "మనిషికోరుకున్నవాటితో పాటు కోరుకోనివికూడా కొన్నింటిని దేవుడిస్తూంటాడని" నిజమే కానీ ఇది సాకుగా దేవుడిచ్చిందే పుచ్చుకుంటూ వుందాం అనేలాటి నిరావ్యపారత్వం ప్రబలే అవకాశం గల విషయాలున్న రచనలు అంత మంచివిగావు దేశంయొక్క ఆరోగ్యానికి. నాటికా బాగా నిర్వహించారు. రక్తి కట్టింది

డిసెంబరు 3 సా॥ 6-15 కు సత్య రచించిన "మట్టి మనుషులు" నాటికను విజయవాడ కేంద్రంవారు ప్రసారం చేసారు. ఎవళ్ళు ఎవళ్ళతో ఎప్పుడు ఎందుకు ఎలా మాట్లాడుతున్నారో (మాట్లాడాలో) కూడా తెలియకుండా చేసిన రచన ఇది; ఉదా. మునసబుగారితో డాక్టరు (లేడీ) గారి ప్రసంగం, చంద్రంతో (మధ్యలో) వారి సంభాషణా పైఖరీ చివర కతడు వేళ్ళు కాలిపోయివచ్చి తాను చేసిన మంచి పనులు ఏకరువు పెడ్తుంటే వింటూ ఊరోకటమూ (మందు మాకులు చూడకుండా) ప్రచార నాటకాలకైనా అంత బాగుండదు. నాటికలో వాడిన కొన్ని కొన్ని మాటలు కూడనివి ఉన్నాయి. గిరిజనులకు చింతపండివ్వటం కమ్మర వీధికి సూదులమ్మబోయిన సామెతలాటిది. మొత్తం మీద పనికొచ్చేదంటూ ఒక్కముక్క లేదీ నాటికలో. గ్రామాభ్యుదయానికి గ్రామాలు తగుద్దంతో ముగిసే నాటికలు అంతగా పనికిరావేమో! రాత్రి 9-45 కు విశ్వనాధవారి 'హేతువాదయుగం' హైదరాబాద్ కేంద్రం నుంచి ప్రసారమైంది. త్రిపురనేని రామస్వామి చౌదరి మూల పురుషుడుగా శ్రీ శ్రీ యుగ పురుషుడుగా రచయిత చేసిన నిర్ణయం సముచితం. వీటి భక్తులం అనుకుంటున్న వారికి కూడా అంతు బట్టని వెన్న చిలికి బెట్టారు. అద్యంతాలు శ్రీ శ్రీ గేయం కలిగిన ఈ నాటిక రచయితను చాలా మందికి ప్రీతి పాత్రుడ్ని చేస్తోంది.

---

## ★ చలి మంట ★

(10 వ పేజీ తరువాయి)

ఇది ఈ విషంగా గడిచి పోవాల్సిందే.... ఈ తాత ఇతరుల సేవలో ప్రాణం విడవాల్సిందే...." తాత చెపుతున్నాడు.

మోహన్ బాబు బయటికి చూసాడు అప్పుడే వర్షం తగ్గుముఖం పడుతున్నది. ఉరుములు. మెరుపులు తగ్గలేదు చలిమంట ఆరలేదు.

తాత చితుకుల్ని పేర్చి మంటను ఆరకుండా చేస్తున్నాడు

ఎముకలు కొరికే చలి.... ఈ మంట లేకపోతే ఏమైపోయేవాండ్లం ?....

"తాతా నీ జీవితం ధన్యం.... మోహన్‌బాబు అన్నాడు.

తాతా మోహన్‌బాబును చూసాడు.

దాదాపు తన వయస్సే ఉంటుంది. బెంగాలీ పేరు అది ఎంత పెద్దవాడైనా "బాబు" ఆ పేరు అలా నిల్చిపోతుంది....

మోహన్‌బాబు తలప్రక్కకు త్రిప్పాడు

తాత అతని వైపు చూసాడు.

రెండు అశ్రుబిందువుల్ని కళ్ళలో చూసాడు.

"తాతా !...." మోహన్‌బాబు నిశ్చేష్టుడయ్యాడు. తాత హృదయంలో అగ్ని పర్వతం బ్రద్దలైంది. వేయి సముద్రాలు మనసులో కట్టలు త్రెంచుకొని కలిసిపోయాయి.

మోహనుబాబును విచారం క్రమ్మింది.

"తాతా ! నన్ను క్షమించు... మీ ఇద్దరి జీవితాల్లో జోక్యం కల్పించుకున్నాను... మీ ఎడబాటుకు కొంతవరకు నేను కారణం..."

" మో....హ....న్....బా....బూ.... నువ్వా ?"

తాత ముఖాన విషాదం - ఆశ్చర్యం ముప్పిరి గొన్నాయి.

"ఎంతపని జరిగింది ?..." తాత నివ్వెర పోయాడు. తాతలో పశుత్వం చెలరేగింది. సంకుచితత్వం పెచ్చు పెరిగింది.

"మోహన్ బాబూ.... నన్ను విడిచి దూరంగాపో... నన్ను రెచ్చగొట్టకు...." తాత పెద్దగా అరిచాడు చలి మంట ఆరిపోయింది....

మోహన్‌బాబు అశ్రుధారలతో కదిలిపోయాడు వర్షం అప్పుడే తగ్గుతున్నది....

చూరునీళ్ళు గలగల శబ్దం చేస్తున్నాయి వాగుల వంతలు ఎడతెరిపి లేకుండా ప్రవహిస్తున్నయి.

"శలవు తాతా !..." మోహన్ బాబు మెల్లగా అన్నాడు.

మోహన్ బాబు నేత్రాలలో అశ్రుధారలు తాతలో విషాదాన్ని కాఠిన్యాన్ని ద్విగుణీకృతం చేసాయి.

దీపపుబుడ్డి వెల్తురులో తాత చూసాడు..

మోహన్ బాబు గాఢ నిశీధిలో కలసిపోయాడు.

——0——

**దగ్గు నివారిణి**

తిరగబెట్టకుండా దగ్గును యిప్పుడే నిర్మూలించండి. ఖరీదు రు. 157–15, ట్రయల్ 12—13.

**చెవుడు**

పూర్తి కోర్సుద్వారా చెవుడు పూర్తిగా నయమగును. పూర్తి కోర్సు రు. 147–15, ట్రయల్ రు 17–97 న.పై. జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

**Dr. SHERMAN,**
181. R. N. Guha Road, Calcutta-28